W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

6-5-2025



## పంచాయితీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మండలంలోని రఘునాధపాలెం గ్రామంలో రూ, 20 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామపం చాయతీ కార్యాలయాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అనంతరం కార్యాలయం స్థల దాతలు పోలెబోయిన కుటుం బస్తులు ప్రభాకర్ రావు, నరసింహారావు, కృష్ణమూర్తి, ముత్తయ్య లను శాలువాతో సత్కరించి అభినం దించారు.

02

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన నిర్ణయాలు

- సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వండి
- ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్ఓ



09

మహా ఎఫెక్ట్

ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సైదులు అన్నారు.సోమవారం "మహా " లో "కాసుల కోసం కాన్పులు వ్యాపారం" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంబంధిత శాఖ జిల్లా అధికారుల ఆదేశాలతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ వైరా మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఒకటైన మురళీకృష్ణ హాస్పిటల్ ను రికార్డులను తనిఖీ చేశారు.

## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట



08

సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు.




09

# కారేపల్లిలో సీఎస్‌సీల మోసం

## అమాయకుల బ్యాంకు ఖాతాలో డబ్బుమాయం

కారేపల్లి, మహా

కారేపల్లిలో సీఎస్‌సీ (కస్టమర్ సర్వీస్ సెంటర్)ల మోసాలు రోజుకు ఒకటి వెలుగులోకి వస్తున్నాయి. ఎస్‌బీఐ కారేపల్లికి అనుబందం సీఎస్‌పీలో స్వయం సహాయక సంఘం డబ్బులు రూ.20వేలు మాయం చేస్తే ఆలస్యంగా వెలుగులోకి వచ్చి తిరిగి పైకం చెల్లించారు. సోమవారం ఎస్‌బీఐ మాధారం అనుబంధ సీఎస్‌పీ పెన్షన్ తీసుకోవటానికి వచ్చి వృద్ధురాలిని బురిడీ కొట్టించి రూ.430 అదనంగా కాజేసిన వైనం బయటపడిరది. కారేపల్లి మండలం భల్లునగర్ తండాకు చెందిన కబత్రి అనే వృద్ధురాలు తన పెన్షన్ పైకం కోసం కారేపల్లిలోని మాధారం ఎస్‌బీఐ కు అనుబంధ సీఎస్‌పీకి వెళ్ళింది.



వృద్ధురాలి వేలిముద్రలు తీసుకున్న సీఎస్‌పీ నిర్వాకులు ఎస్‌బీఐ ఖాతాలో ఉన్న రూ.4030, పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ఉన్న రూ.400 డ్రాచేసి, వృద్ధురాలికి మాత్రం రూ.4వేలు చేతిలో పెట్టారు. వృద్ధురాలి ఆకౌంట్ నెంబర్ అమె కుమారుడు మోహన్ సెల్ పోన్ లింక్ ఉండటంతో అతనికి డబ్బులు డ్రాచేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి. పెన్షన్ పైకం ఎంత తీశావని తన తల్లిని మోహన్ ప్రశ్నించగా రూ.4వేలు అని చెప్పింది.





# పంచాయితీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

## స్థల దాతలను అభినందించిన ఎమ్మెల్యే

**కరకగూడెం,మహా:** మండలంలోని రఘునాధపాలెం గ్రామంలో రూ, 20 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అనంతరం కార్యాలయం స్థల దాతలు పోలెబోయిన కుటుంబస్తులు ప్రభాకర్ రావు, నరసింహారావు, కృష్ణమూర్తి, ముత్తయ్య లను శాలువాతో సత్కరించి అభినందించారు.అనంతరం అన్ని శాఖల అధికారులతో పంచాయితీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ పరిధిలో గల గ్రామలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేసారు అలాగే పంచాయతీలలో నీటి సరఫరా,కరెంటు,ఇరిగేషన్, విద్య, వైద్యం,అన్ని సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వారంలోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులయినా ప్రతీ ఒక్కరికి ఇప్పించే బాధ్యత తనదని తెలియజేశారు. అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తానై చూసుకుంటానని అని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందజేశారు తక్షణమే తగు అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమానికి కరకగూడెం ఎమ్మార్వో నాగప్రసాద్ ,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ , మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి, మండల నాయకులు ఎర్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో అన్ని సమస్యలు తీరుతాయి



**బోనకల్ - మహా:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు అన్నారు. గత పాలకులు చేసిన ధరణి చట్టంతో రైతులు మోసపోయారని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కు వ్యవసాయ శాఖ అధికారులు లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ.... భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు.

# గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం



**ఖమ్మం జిల్లా, మే 5, మహా:** రాష్ట్ర ప్రభుత్వం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మే 1వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఇంటి వద్దకే పోషకాహారాన్ని (టేక్ హోం రేషన్) సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కూసుమంచి అంగన్వాడీ-1 కేంద్రంలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు గుడ్లు, సరుకులు వంటి పోషకాహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్లు పాల్గొని సరఫరా చేయడం జరిగింది. పోషకాహారం అందించడం ద్వారా తల్లుల ఆరోగ్యం, శిశు పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దీనిని అంగన్వాడీ కేంద్రంలో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశం



**కూసుమంచి, మే 5, మహా:** కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు జరగనున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పియం శ్రీ పాఠశాలలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం





**దమ్మపేట ,మే5 -మహా :** వేసవికాలంలో విద్యార్థుల కు వేసవి శిక్షణా తరగతులను ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులతో కలిసి మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ సోమవారం ప్రారంభించారు. మల్కారం ,పట్వారిగూడెం ,దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మే 5 వతేదీ నుండి 21 వతేది వరకు వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ లో 6వ తరగతి విద్యార్థుల నుండి 9 వ తరగతి విద్యార్థుల వరకు అందరూ పాల్గొనే అవకాశం ఉందని ఎం.ఇ.వో తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ తరగతులు ,చిత్రలేఖనం ,కరాటే , ఇండోర్ ఆటలు ,అవుట్ డోర్ ఆటలు.నృత్యాలు , యోగా ,ఈ శిక్షణ లో అందజేస్తారు. ఉదయం 8గం.లనుండి 11గంటలవరకు మాత్రమే నిర్వహిస్తారు. ఈ సమయంలో విద్యార్థుల కు స్నాక్స్ ,త్రాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేయనైనదని వివరించారు. కాబట్టి వేసవికాలంలో ఎండలకు బయట విచ్చలవిడిగా తిరగకుండా ఉండేందుకు విద్యార్థుల కు ప్రత్యేకంగా ఈ శిక్షణ లు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేస్తున్నారని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దమ్మపేట హెచ్.ఎం.ఉషారాణి , అమ్మ ఆదర్శకమిటీల ఛైర్మన్లు , పాఠశాల మాజీ విద్యాకమిటి ఛైర్మెన్ లు ,గ్రామస్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పి.యం.శ్రీ పాఠశాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు



**దమ్మపేట ,మే5 -మహా:** భూగర్భజలాలు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , వర్షపు నీటిని నిల్వ చేయడానికి ఇంకుడు గుంతల ఆవశ్యకత ఎంతో ఉన్నదని తెలియజేస్తూ ,మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధ్యాపకులు ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిన అనంతరం పాఠశాల హెచ్.ఎం. ఉషారాణి తన సహచర అధ్యాపకుల తో కలిసి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వర్షపు నీటిని నిల్వ చేయడానికి బావులు ఎక్కువగా ఉండేవని ,నేటి యుగంలో యువతకు భావి అంటే ఏమిటనే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆనాడు చెరువులు ,కుంటలు సమృద్ధిగా ఉండటం వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకిపోయి ,భూగర్భజలాలు పెరిగేవని అన్నారు. నీరు సకల జీవనానికి జీవనాధారమని, నీటిని నిల్వలు చేయడం అందరి భాధ్యతగా గుర్తుంచుకోవలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,భాగ్యలక్ష్మి, అమృత కుమారి , రాంబాబు ,భాస్కరాచారి ,మల్లేశ్వరరావు ,నాగేశ్వరరావు ,మోహనరావు, కొండలరావు, బిపిన్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కరకగూడెం, మహా:** మండలంలోని రఘునాధపాలెం గ్రామపంచాయితీ కార్యాలయంలో కరకగూడెం మండలానికి చెందిన 13 మందికి రూ 13,01508, లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు కరకగూడెం మండలానికి చెందిన 16 మందికి సిఎంఆర్ఎఫ్ రూ, 12,లక్షల చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు.మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధులను అందజేస్తుందన్నారు. కార్యక్రమానికి కరకగూడెం ఎమ్మార్వో నాగప్రసాద్,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బల్ హుసేన్, మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి, మండల నాయకులు ఎర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**కూసుమంచి, మే 5, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, పౌరసమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. ముందుగా ఉదయం 10గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.30గంటలకు మల్లేపల్లి గ్రామం, 11గంటలకు జక్కేపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం పాలేరు గ్రామంలో పాలేరు-అశ్వరావుపేట రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి నేరుగా కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరుకానున్నారు.



### ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీలో

కూసుమంచి మండలంలో పర్యటన అనంతరం సాయంత్రం 4.20గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో సీసీ. రోడ్లకు శంకుస్థాపన చేయనున్న మంత్రి పొంగులేటి, అనంతరం ఏదిలాపురం మున్సి పాలిటీ పరిధిలోని పెద ్దతండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నారు. అక్కడే లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాది ముభారక్ చెక్కులను పంపిణి చేయనున్నారు. అనంతరం సాయంత్రం 5.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, సాయంత్రం 6గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీలోని కరుణగిరి వద్ద ట్రాఫిక్ సిగ్నల్, వీది లైట్ల ఏర్పాటుకు శంఖుస్థాపన చేయనున్నారు. కావునా వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.



# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కరకగూడెం, మహా :** మండల పర్యటనలో భాగంగా కరకగూడెం మండలంలో తాటిగూడెం, వెంకటాపురం వట్టం వారి గుంపు,చిర్రమళ్ళ గ్రామాలలో రూ 40 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి కరకగూడెం ఎమ్మార్వో నాగప్రసాద్,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుసేన్ ,చందా సంతోష్, మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి, మండల నాయకులు ఎర్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఐడి కార్డు నమోదు

**ముదిగొండ మే 05 మహా:** రైతులకు ఐడి కార్డులు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి టి వేణు యాదవ్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫార్మర్ ఐడీ' ప్రాజెక్టు అమలుకు ముదిగొండ మండలం సిద్ధమైందని,ఈప్రాజెక్టు కింద ప్రతీ రైతుకు 11 నంబర్ల యూనిక్ ఐడీ కేటాయించి,వారికి ఉన్న



భూమి రకం,సాగు,వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేయనున్నదని ఆయన చెప్పారు.ఇప్పటికే వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ)కు శిక్షణ ఇచ్చిన ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.ఈనెల చివరి వరకు రైతులందరూ తప్పకుండా నమోదు చేసుకోవాలని, రైతులు ఆధార్ కార్డు,పట్టాదారు పాసు బుక్ జిరాక్స్ తోపాటు,ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నెంబర్ తీసుకొని,మండల పరిధిలోని 7 క్లస్టర్ ముదిగొండ, పమ్మి, చిరుమర్రి, మాదాపురం, బాణాపురం,వల్లభి,వనంవారికిష్టాపురం రైతు వేదికల్లో ఏఈఓలను సంప్రదించాలని, రైతులు అందరూ సహకరించి తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఏఓ టి వేణు యాదవ్ కోరారు.

# విఠల్ రావు నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**మణుగూరు, మహా:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్య శిబిరంలో 145 మందికి ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మణుగూరు ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసా చారి,మేనేజర్ భైరెడ్డి వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.భాస్కర్ రావు,సంక్షేమ అధికారి పిబి అవినాష్,మేనేజ్మెంట్ ట్రైనీ సాయి శ్వేత, స్టాఫ్ నర్స్ రూపశ్రీ,ఆసుపత్రి సిబ్బంది నాగమణి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కాంపల్లి బాలుకు గద్దర్ ఐకాన్ అవార్డు

**తల్లాడ, మే, 5( మహా):** తల్లాడ మండల కేంద్రంలో, రెడ్డిగూడెం, గ్రామం, కాంపల్లి బాలు, హైదరాబాద్ బిర్లా సైన్స్ భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ అరుణ ఉపాధ్యక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో " గద్దర్ ఐకాన్ అవార్డు "ను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంకి చెందిన కవి గాయకుడు బాలకృష్ణ అలియాస్ బాలు కాంపల్లి స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. బాలు కాంపల్లి ఉద్యమ పాటలు జానపద పాటలు రాస్తూ పాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాడు. తెలంగాణనే కాకుండా ఆంధ్రప్రదేశ్.చతీస్ గడ్.కర్ణాటక.ఢిల్లీ.ముంబైయి రాష్టాలలో కూడా తన బృందంతో ప్రదర్శనలు ఇచ్చాడు.గల్ఫ్ దేశాలకు వెళ్ళి మోసపోయి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న మహిళల పై పాటలు.బతుకమ్మ పాటలు. జానపద పాటలు. పొలిటికల్ పాటలు.అభ్యుదయ పాటలు రాస్తూ రచయితగా రానిస్తున్నాడు బాలు కాంపల్లి.హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ . తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ .విమలక్క వేగుగోపాలాచారి . సంస్థ చైర్మన్ అరుణ అశోక్ చేతుల మీదుగా గద్దర్ ఐకాన్ అవార్డు అందుకోవటం జరిగింది. బాలు కాంపల్లి గద్దర్ అవార్డ్ రావటం పట్ల.ఉమ్మడి ఖమ్మం జిల్లా కవులు కళాకారులు మరియు, తల్లాడ మండల ప్రజలు అందరూ, రెడ్డిగూడెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# పెద్దవాగు వంతెనను సందర్శించిన ఎమ్మెల్యే పాయం

**కరకగూడెం,మహా:** మండల పర్యటంలో భాగంగా కరకగూడెం, చిరుమళ్ళ గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు వంతెన ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా బ్రిడ్జి సైడ్ వాల్ కోతకి గురి కావడంతో సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని తగు అధికారులతో ఫోన్లో మాట్లాడి బ్రిడ్జి సైడ్ వాల్ నిర్మాణ పనులకు రూ 20 లక్షల నిధులను మంజూరు చేశారు. ఇకపై బ్రిడ్జి సైడ్ వాల్ కోతకి గురికాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమానికి కరకగూడెం ఎమ్మార్వో నాగప్రసాద్, ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఇక్బాల్ హుసేన్, మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి తిరుపతయ్య, మండల నాయకులు యర్ర సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ముదిగొండ మే 05 మహా:** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,గత ఇందిరమ్మ కమిటీల ఇచ్చిన పేర్లను వెంటనే రద్దు చేయాలని అధికారులు తిరిగి,రీ సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.లబ్ధిదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లపై రీ సర్వే చేయకుండా అనర్హులకు ఇస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం వివిధ గ్రామాల ఇండ్ల అర్హుల జాబితాను ఎంపీఓ వాల్మీకి కిషోర్,తాహశీల్దార్ కొక్కుల సునీతఎలిజిబెత్ లకు అందజేశారు.ఇండ్ల జాబితాను జిల్లా కలెక్టర్ కు తెలియజేసి అనర్హుల జాబితాను,మరొకసారి అర్హుల జాబితాను పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,పోట్ల వెంకటప్రసాద్,బంక మల్లయ్య, పాము సిల్వరాజు,సిహెచ్ బిక్షం,బత్తుల వెంకట్రావు, పంది శ్రీను,ఏలూరి రమేష్,షేక్ ఖాజా,కొమ్మూరి రమేష్,పి కోటేష్ యాదవ్,మల్లెపల్లి శంకర్,పోటు ప్రసాద్,పోట్ల రవి,టి గురుమూర్తి, కొత్తపల్లి నాగార్జున,సంజీవరెడ్డి,పడిశాల భద్రయ్యతోపాటు, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.



# పగిళ్ళ లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన భూక్యా సురేష్



**కూసుమంచి మే 5, మహా:** కూసుమంచి మండలం, పాలేరు గ్రామానికి చెందిన పగిళ్ళ.లింగయ్య ఇటీవల క్యాన్సర్ కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మృతిచెందారు. కరుడు గట్టిన కాంగ్రెస్ వాది మృతి చెందిన విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే పాలేరు లోని వారి ఇంటికి వెల్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 75 కేజీ ల బియ్యం అందించారు. వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు కూసుమంచి మండల నాయకులు బానోత్.నాగేశ్వర రావు, బెల్లంకొండ.కిరణ్, తైదాల.వీరస్వామి, సురభి నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు మునావత్.బిక్షం,గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తుల.ఉప్పయ్య,బాధవత్. బాసు, దోమల వెంకటేశ్వర్లు, పగిళ్ళ.ఉపేందర్, యడవల్లి.కమలాకర్, యువత మేలుకో ఆర్గనైజేషన్ సభ్యులు శీలం.రామ కృష్ణ, నాగార్జున,నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**కామేపల్లి,మే 5 -మహా:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నిరుపేదకు నేరుగా సంక్షేమ పథకాలు అందించే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతున్న అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండి ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్,డిసిసిబి , కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నాయకులు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జులపూడి రాంబాబు, అజ్మీర రాందాస్,మండల, గ్రామ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి




**ఖమ్మం, మే -05, మహా:** సోమవారం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్ ను జిల్లా సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాకులు బాణోత్ లక్ష్మణ్ నాయక్ తో కలెక్టర్ ముచ్చటించారు. గత 13 సంవత్సరాలుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని, ముందుగా ఒకడిగా మొదలు పెట్టి నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకం తో కార్బైడ్ రహిత పండ్లలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామి పండ్లలను అమ్మడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్ లో మామిడి పండ్ల మార్కెట్ రావడం తో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామని రైతు లక్ష్మణ్ నాయక్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నమని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు.

# కాసులు కొట్టు... బర్త్ సర్టిఫికెట్ పట్టు

### కాసుల కోసం కక్కుర్తి పడుతున్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు

### వైరా కేంద్రంగా నకిలీ సర్టిఫికెట్స్ దందా.. నకిలీ సర్టిఫికెట్ తో మైనర్ కు కళ్యాణ లక్ష్మి

**వైరా, మహా:** దేశంలో ఉగ్రదాడి అలజడి రేపిన సమయంలో కూడా వైరా లో మాత్రం కొంతమంది అక్రమార్కులు అమాయకుల అవసరాలను ఆసరా చేసుకుని నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు.డబ్బులు ఇస్తే చాలు పాకిస్తాన్ వాళ్లకైనా బర్త్ సర్టిఫికెట్ ఇచ్చే మహాగణులు వైరా కేంద్రంగా దందా కొనసాగిస్తున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.కొందరు ఉద్యోగులు కూడా ఇందులో భాగస్వాములై డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసే స్థాయికి దిగజారటం వ్యవస్థలోని అవినీతిని, బాధ్యత రాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి. ఉపాధి కోసం యువత నకిలీ సర్టిఫికెట్ల వెంట పరుగులు పెరుగుతుండటంతో వైరాలో నకిలీ సర్టిఫికెట్ల దందా మూడు పువ్వులు,ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.పదవ తరగతి నుంచి మొదలు ఏ సర్టిఫికెట్ కావాలన్న ఒరిజినల్ ను తలదన్నేలా క్షణాల్లో తయారు చేసి అందిస్తారని విశ్వసనీయ సమాచారం.తాజాగా తల్లాడ మండలంలోని సుమారు 16 ఏండ్ల వయస్సు ఉన్న బాలికకు సైతం కల్యాణలక్ష్మి మంజూరు చేయడం చర్చనీయాంశంగా మారింది.వివాహ ధృవీకరణ పత్రం మంజూరు చేసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఏ విధమైన పరిశీలన చేయడం లేదా లేక కాసులకు కక్కుర్తి పడ్డాడా అనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది.ఆ మైనర్ బాలికకు వివాహం చేయడమే నేరమే కాకుండా కళ్యాణ లక్ష్మి కోసం వైరా మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పటల్ లో జన్మించినట్టు సృష్టించి వైరాలోని ఓ ప్రముఖ నాయకుడి మీ సేవ ద్వారా కల్యాణలక్ష్మి పథకానికి అవసరమయ్యే వయసు నిర్ధారణ తెలిపే నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేసి కళ్యాణ లక్ష్మి చెక్కును పొందినట్లు సమాచారం.ఇలా ఎవరికి వారు అడ్డదారులు తొక్కుతూ లబ్ధి పొందుతున్నారు. మరోవైపు విదేశాలలో ఉంటున్న వారికి సైతం కల్యాణలక్ష్మి పొందుతున్నా తహసీల్దార్ దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన కూతురుకు ఇటీవల బాల్య వివాహం చేశారు.అనంతరం కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేసుకొని సదరు వ్యక్తి




తహసిల్దార్‌కు సమర్పించాడు.అది బాల్య వివాహం అని తెలిసినా అధికారులు మాత్రం ఓ నాయకుడు మాట విని అది బాల్య వివాహం కాదంటూ ధ్రువీకరణ పత్రం రాయించి కల్యాణలక్ష్మి అర్హత పత్రాన్ని సృష్టించినట్లు సమాచారం.ఇదిలా ఉంటే మండలంలోని అనేక గ్రామాల్లో అనర్హులు కూడా కొందరు కల్యాణలక్ష్మి చెక్కులు పొందుతున్నారని,దీనిపై తహసీల్దార్ దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

### పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న వివాహాల్లో,వివాహ ధ్రువీకరణ పత్రాన్ని అందించే కొంతమంది పంచాయతీ కార్యదర్శులు నూతన వధూవరులకు సరైన వివాహ అర్హత వయస్సు ఉన్నదా? లేదా? అని పరిశీలించకుండా,వివాహ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేస్తున్నారు.వీటితో పాటు వివాహం జరిగిన రెండు మూడు సంవత్సరాలకు కూడా వివాహ ధ్రువీకరణ పత్రాన్ని నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేస్తున్నారనే విమర్శ, చేతివాటం పొంది వివాహ ధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తున్న విమర్శలు పలు గ్రామాల్లో వినిపిస్తుంది.

### వైరా కేంద్రంగా నకిలీలు..

మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి చెందిన యాజమాన్యం, మీసేవ కేంద్రం,ఓ ప్రభుత్వ ఉద్యోగి కలిసి నిరంతరం కల్యాణలక్ష్మి అర్హతకు వయసు నిర్ధారణ తెలిపే నకిలీ స్టడీ సర్టిఫికెట్స్ అందిస్తూ వేలాది రూపాయలను అక్రమ మార్గంలో అర్జిస్తున్నారనే విమర్శ వినిపిస్తుంది. దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నకిలీ ధ్రువపత్రాలు అందించే ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు

బాల్య వివాహం చేయటం చట్టరీత్యా నేరమని,ఆ నేరానికి తోడు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వం పథకాలను పొందుటం మరొక నేరమని, కళ్యాణ లక్ష్మి చెక్కులపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి, ఆరోపణ వాస్తవము అని ధ్రువీకరణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని తల్లాడ తహసీల్దార్ వి.సురేష్ తెలిపాడు.

## చెరువుల ను పరిశీలించిన తహశీల్దార్



**దమ్మపేట ,మే5 -మహా:** మండల పరిదిలోని చెరువుల ను ,కుంటలను స్ధానిక ఇన్చార్జి తహశీల్దార్ వాణి , ఇరిగేషన్ శాఖాధికారులు సోమవారం పరిశీలించారు. మం దలపల్లి లోని కోనేరు ,మంగలికుంట ,దమ్మపేటలో కోమళ్ళ చెరువు ,రామాంజమ్మ కుంట లను అధికారులు పరిశీలించారు. చెరువులు ఆక్రమణలకు గురి అవుతున్నాయనే కోణంలో పరిశీలించారా...? లేక వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ముం దస్థు మరమ్మతులు చేయించడానికి పరిశీలన చేశారా...? అనే విషయం తేలాల్సి ఉంది. ఇప్పటికే పైన పేర్కొన్న చెరువులు ,కుంటలు దాదాపుగా బఫర్ జోన్ దాటి ఆక్రమణల పాలైనట్లు కొందరు గ్రామస్థులు ఆరోపణలు చేస్తున్నారు. చాలా విలువైన భూములు కావడంతో ఎవరికి వారే పెత్తందారీలుగా అన్యాక్రాంతం చేస్తున్నారు. ఇట్టి విషయంపై పలుమార్లు గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ ఫలితం శూన్యం కావడం తో అధికారులే అక్రమాలకు తెరలేపుతున్నారా....? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోట్ల విలువైన భూముల ను కాపాడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు రావడం ఆశ్చర్యం చెందాల్సిన విషయమేమి కాదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిజాయితీ తో పనిచేసే అధికారులైతే గనుక బఫర్ జోన్ లో ఉన్న ఆక్రమణలను తొలగించి ,ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందని స్ధానికులు కోరుతున్నారు. ఈ విషయమై తహశీల్దార్ ను వివరణ కోరగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నే చెరువులు ,కుంటలను పరిశీలించామని , ఆక్రమణల విషయం తమ దృష్టికి రాలేదని వివరించారు.

## మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**ఖమ్మం, మే - 05:మహా:** మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మం త్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భం గా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలి, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారం తో హాజరుకావాలని ఆదేశించారు.

## నిరుపయోగంగా ఉన్న కాలువను పూడ్పించండి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 5 (మహా):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ మరియు స్ధానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎం డార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులలో ముఖ్యమైనవి.... సుజాతనగర్ మండలం సర్వారం కోయగూడెంలో నివాసం ఉంటున్న జరుపుల లక్ష్మణ్ కు లక్ష్మీదేవి పల్లి మండలం కారుకొం డ పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల 2006వ సంవత్సరంలో ప్రభుత్వం వారు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ కొరకు పెద్ద సైజు కాలువ తన పొలం గుండా త్రవ్వారని , దానికి దాదాపు నాలుగు ఎకరాల భూమి కోల్పోయానని, కానీ కాలువలో నీళ్లు రానందున కాలువ పూడ్చాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు మరియు మట్టి అవసరం ఉన్నందున ప్రభుత్వం వారు నా భూమిలో ఉన్న కాలువను పూడ్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సుజాతనగర్ తహసిల్దార్ కు ఎండార్స్ చేసారు.

# భరోసా పేరుతో రైతుకు మోసం!

### ఎన్నికల జాడ్యం... పంటల మాయం! ● వాగ్దానాల వరాలన్నీ మోసపు వానలేనా?

**ఖమ్మం - మహా:** ఎన్ని ఎన్నికలైనా మళ్లీ మళ్లీ మోసపోవాల్సిందేనా అన్న ప్రశ్నను ఒక్క రైతు కాదు... నలుగురు నడిపే దేశాన్ని నడిపించే అన్నదాతలంతా అడుగుతున్నారు. ఎకరాకు రూ.7,500 ఇస్తామని నినాదాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నాలుగు ఎకరాలకు రూ.6,000 కూడా పూర్తిగా ఇవ్వలేకపోవడమే కాదు, నిధులు ఎప్పుడు వస్తాయన్న స్పష్టత ఇవ్వకుండా నిస్సహాయంగా చూస్తూ ఉండిపోవడం ఆవేదన కలిగిస్తోంది. పూర్వ పాలకులు రైతుబంధు పేరిట ముందుగానే నిధులు విడుదల చేస్తే, ఇప్పుడు రైతు భరోసా పేరిట సీజన్ ముగిసిన తర్వాత కూడా ఖాతాల్లో డబ్బులు లేకుండానే రైతు జీవితం సాగిపోతున్న దుస్థితి ఎదురవుతోంది. ఈ పథకం పేరుకు భరోసా... గుండెకు బాధ, చేతులకు బడ్డు, కంటికి కన్నీటి చిలకలు మిగిలాయి. భవిష్యత్ పం టల ఆశలు కూడా మాయమవుతున్న ఈ సమయం లో... ఇది కేవలం వ్యవసాయానికి సంబంధించిన సమస్య కాదు... రైతు అస్తిత్వానికి సంబంధించిన అత్యవసర ఆలోచన కావాలి.

### వాగ్దానం వర్షం కాదు... వాయువు మాత్రమే!

ఎన్నికల సమయంలో రైతులపై ప్రేమచూపిన ప్రతి పార్టీలా... కాంగ్రెస్ పార్టీ కూడా తనదైన శైలిలో నమ్మకాన్ని రుచి చూపించింది. 'రైతు భరోసా' పేరుతో ఎకరాకు రూ.7,500 ఇవ్వబోతున్నామని ప్రకటించి రైతుల మద్దతు పొందింది. కానీ పాలనలోకి వచ్చాక ఆ హామీని తొలగించడం ఒక్కటే కాదు... మిగిలిన రూ.6,000కూ లెక్కలొద్దని చేతులు దులుపుకోవడం రైతులను మోసపూరితంగా అనిపిం చేలా చేసింది.

### పంటలు ముల్లుగా మారిన స్థితి!

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.25 లక్షల మంది



రైతులున్నా... యాసంగి నాటికి కేవలం నాలుగు ఎకరాలకు మాత్రమే నిధులు విడుదలయ్యాయి. మిగిలిన రైతులు, ముఖ్యంగా మధ్య తరగతి, చిన్న రైతులు, విత్తనాలు, ఎరువులు కొనాలంటే ఒంటరిగా మిగిలారు. అప్పులు చేయడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. ఒక రైతు వ్యాఖ్య – 'నమ్మకం మీద సాగు చేశాం... ఇప్పుడు వడ్డీ మీద పంట ఎలా నిలబెట్టుకోవాలి?' – ఈ మాటలే నేటి వ్యవసాయ పరిస్థితికి అద్దం పడతాయి.

### కొత్త వాళ్లకు బోధ కావాలసిన తరుణం.

బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకం క్రమబద్ధంగా అమలు అవుతూ, సీజన్ ప్రారంభానికి ముందే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతూ ఉం డేది. ఇది రైతుకు నమ్మకాన్నిచ్చింది. కానీ ఇప్పుడు రైతు భరోసా పేరు చెప్పి నామమాత్రంగా అమలు చేస్తూ, పథకం పరిమితులను తీసుకురావడం రైతు నమ్మకాన్ని నశింపజేస్తోంది.

### పథకానికే ప్రాణాంతకం

ప్రభుత్వం నిధులు విడుదల చేసిన పద్ధతిని పరిశీలిస్తే, పూర్తి స్పష్టత లేకుండా గ్రామ స్థాయిలో ఎంపికలు జరిగాయి. ఎవరికి ఎప్పుడు వస్తుందో తెలియని దుస్థితి. దరఖాస్తులు చేసినా, అర్హత ఉందని గుర్తిం చినా డబ్బులు రాకపోవడం, అర్హత లేని వారికే రావడం వంటి అనేక ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది పాలనా అవ్యవస్థకు నిదర్శనం.

### రైతుకు నిద్ర లేక రాత్రులు!

వానాకాలం సాగు కోసం విత్తనాలు సిద్ధం చేయాల్సిన ఈ సమయంలో పెట్టుబడికి రైతు చేతిలో ఒక్క పైసా లేదు. అప్పులు తెచ్చుకున్నా వడ్డీలు అధికంగా పెరిగాయి. పత్తి ధరలు ఊహించిన స్థాయిలో లేకపోవడం, జొన్నను కొనుగోలు చేయకపోవడం... అన్నీ కలిపి రైతు పరిస్థితిని మరింత దిగజార్చాయి.

### ఇదే రైతు గుండెగాయం

ఒక్కసారి ప్రభుత్వం దీన్ని పునఃసమీక్షిం చాలి. రైతు భరోసా పేరుతో చేస్తున్న చర్యలు నిజంగా రైతుకు భరోసా కల్పిస్తున్నాయా? లేక గాయాన్ని గుడిచేస్తున్నాయా? అన్నదానికి సమాధానం తెలుసుకోవాలంటే... ఒక రైతు ఇంటికి వెళ్లి ఆయన కన్నీళ్లను చూడాలి.

## భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలి

**బోనకల్, మే-5,మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్,



నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉం దన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుం దన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమిం చిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ "మార్క్స్' సిద్ధాంతం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 5 (మహా):** పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొండి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 5 (మహా):** బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ వచ్చే నెల 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు.

# భారీ స్థాయిలో గంజాయి పట్టుకున్న ఇల్లందు పోలీసులు

**ఇల్లందు - మహా:** ఒరిస్సా నుంచి అక్రమంగా ఇల్లందు నుంచి జహీరాబాద్ కు ఒక ఆటోలో తరలిస్తున్న రూ. 55 లక్షల విలువైన 111 కేజీల గంజాయిని... ఇల్లందు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పి చంద్రబాను తెలిపారు. ఎవరికి అనుమానం రాని తీరుతో ప్యాసింజర్ ఆటోని ఎంపిక చేసుకున్న స్మగ్లర్లు సీటు కింద గంజాయిని ఏర్పాటు చేసుకొని తరలిస్తూ తరలింపును పర్యవేక్షించేలా ఓ ద్విచక్ర వాహనాన్ని సైతం ఏర్పాటు చేసుకున్న తీరును పోలీసులు గుర్తించి ద్విచక్ర వాహనాన్ని సైతం స్వాధీనం చేసుకున్నారు విశ్వసనీయ సమాచారంతో ఎస్సై శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పట్టుకున్న ఈ ఘటనలో సభావత్ వెంకన్న, మూడు శ్రీను అనే ఇద్దరిని అదుపులో తీసుకోగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఒరిస్సా నుంచి మహారాష్ట్ర వరకు చేరాల్సిన గంజాయిని భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు మీదుగా జహీరాబాద్ వరకు మొదటగా తరలించేందుకు యత్నిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలిందన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

- నాయి బ్రాహ్మణులకు రుణాలు రాయితీలు కల్పించాలి
- కులవృత్తులను కాపాడాలి
- నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి
- నాయి బ్రాహ్మణుల ప్రదర్శన అంబేద్కర్ కు వినతి పత్రం
- వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన
- అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం ..



**ఖమ్మం మే 5 : మహా:** తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని , నాయి బ్రాహ్మణుల ను వృతిభివృద్ధి పరంగా రుణాలు , రాయితీలను అందజేయాలని , దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి , ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు . అంతకుముందు పెవెలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు . అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని , కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి , ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు , రాయితీలు కల్పించాలి , పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు , కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ , టిఆర్ఎస్ , బిజెపి , ప్రజా పంథా మాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని , మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా , మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్త కుండ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు , ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు , సన్నే ఉదయ ప్రతాప్ , ఆవుల అశోక్ , సామాజికవేత్త కొత్తపల్లి రవి ( హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## అక్రమంగా నివసిస్తున్న వలసదారులను పంపించేయాలి

అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్ధతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు.



# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

**ఖమ్మం రూరల్ - మహా:** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్దిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌తో గిరిజన ప్రాణాలకు ముప్పు



**కారేపల్లి, మహా:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏజన్సీలో మావోయిస్టుల అంతం పేరుతో గిరిజన ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భూక్య బావ్ సింగ్ 3వ వర్ధంతిని సోమవారం నానునగర్‌తండాలో జరిగింది.పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు అధ్యక్షతన జరిగిన సభలో భూక్య వీరభద్రం మాట్లాడుతూ అడవులపై ఆధారపడి జీవనం సాగించే గిరిజనుల అటవీ ప్రాంతం నుంచి వెళ్ళగొట్టి అక్కడి ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తుల దోచిపెట్టే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని విమర్శించారు. అటవీ హక్కుల చట్టాన్ని, గిరిజనులకు ప్రత్యేకమైన 1/70 చట్టాన్ని కాలరాసే విధంగా నకిలీ గ్రామసభలు పెట్టి బెదిరిస్తూ అటవీక పాలన సాగిస్తున్నారన్నారు. మావోయిస్టుల సమస్యను సామాజిక సమస్యగా కాకుండా శాంతి భద్రతల సమస్యగా చూడటం దుర్మార్గమన్నారు. అటవీ హక్కుల చట్టం అమలు జరపకుండా అటవీ రక్షణ నిబంధనల చట్టం పేరుతో గిరిజనులను మోసం చేస్తుందన్నారు. కారేపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు జరపకపోగా లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. తాగు,సాగు నీరు సమస్య, కరెంటు, రేషన్ కార్డులు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేరు గొప్ప ఊరు దిబ్బ మాదిరిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర పాలకుల తీరుపై ప్రజలు పోరాడాల్సిన తరుణం వచ్చిందన్నారు. పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భూక్యా బావుసింగ్ వంటి నేతలు పోడు హక్కుల పోరాటాలు నెరిపిన నేపథ్యంలో హక్కులు సాధించుకున్నామన్నారు. అమరుల పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్దామన్నారు. అంతకు ముందు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వల్లబోయిన కొండలరావు, అజ్మీర శోభన్ బాబు, మన్నెం బ్రహ్మయ్య, భీమ, భూక్య హరిచందర్, భూక్య సైదులు, మాజీ సర్పంచ్ రామ్ జీ, హర్యా, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థత పాలన సాగించిన బీఆర్ఎస్



**నేలకొండపల్లి, మే 5 మహా:** బీఆర్ఎస్ పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని కోరట్లగూడెం లో కాంగ్రెస్ సేవా దళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు నివాసంలో సన్న బియ్యం తో అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిన బీఆర్ఎస్ విమర్శించటం హాస్యస్పదంగా ఉందని అన్నారు. ఇప్పుడు ఉన్నది పేదల ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కేంద్రం సహకరించకపోయిన కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కోటి మందికి సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. రేషన్కార్డులను త్వరలోనే అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం కు కనువిప్పు కలిగేలా ఇందిరమ్మ పాలన ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, హనుమంతరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, మార్తి కోటి, గట్టిగుండ్ల విజయ్, కడియాల నరేష్, కణతాల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ పంపిణి



**నేలకొండపల్లి, మే 5 మహా:** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ప్రభుత్వ హస్పిటల్ లో నిర్వహించారు. సోమవారం స్థానిక హాస్పిటల్ లో రోగులకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లు వెంకన్న, రాయపూడి నవీన్, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, లక్కం ఏడుకొండలు, గట్టికుండ్ల విజయ్, కడియా నరేష్, గొలుసు పవన్, మల్లయ్య, కొడిరెక్క వినోద్, అనంతు సత్యనారాయణ, ముక్కంటి, సాయినవీన్ తదితరులు . పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కామేపల్లి,మే 5 -మహా:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నిరుపేదకు నేరుగా సంక్షేమ పథకాలు అందించే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతున్న అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండి ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్,డిసిసిబి , కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నాయకులు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జులపూడి రాంబాబు, అజ్మీర రాందాస్,మండల, గ్రామ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## యువవికాసానికి సిబిల్ స్కోర్ లింక్ వద్దు



**కారేపల్లి, మహా:** నిరుద్యోగులకు ఉపాధి మార్గాన్ని ఇచ్చే యువవికాస పథకానికి పాన్ కార్డు, సిబిల్ స్కోర్, ప్రయివేటు బ్యాంకులతో రుణాలకు లింక్ పెట్టవద్దంటూ సోమవారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్‌మాదిగ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభ్యున్నతికి ప్రవేశ పెట్టిన ప్రభుత్వ రుణాలకు సిబిల్ స్కోర్‌కు ముడి పెట్టటం వలన బ్యాంకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తాయన్నారు. యువవికాసం సక్రమంగా అందాలంటే సిబిల్, పాన్‌కార్డు, ఇతర బ్యాంకులలో రుణాలతో సంబంధం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎస్సీ లోని 59 కులాలకు అందేలా చర్యలుతీసుకోకావాలనికోరారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసైతం వినతిని పంపినట్లు తెలిపారు.

## విద్యుద్ఘాతంతో పోటో స్టూడియో దగ్ధం

**కారేపల్లి, మహా:** కారేపల్లిలోని చందు ఫోటో స్టూడియో లో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించి స్టూడియోలో విలువైన వస్తువులు అగ్నికి ఆహుత్కెనాయి. పెద్ద జిరాక్స్ మిషన్, కంప్యూటర్లు, పోటో, వీడియో కెమెరాలు కాలిపోయాయి. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సీతారాములు స్టూడియో నుండి పొగలు రావటాన్ని చూచి ఫైర్ స్టేషన్‌కు, స్టూడియో యాజమానికి సమాచారం ఇచ్చారు. ఇల్లందు నుండి ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. ఈ అగ్నిప్రమాదంలో రూ.10 లక్షల విలువైన వస్తువులు కోల్పయినట్లు బాధితుడు దారావత్ రాంచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి పోలీసులకు పిర్యాదు చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెటర్ సామినేని నర్సింహరావు స్టూడియోను సందర్శించి పంచానామా నిర్వహించారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన నిర్ణయాలు

### సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వండి

### ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ





మహా ఎఫెక్ట్

**వైరా, మహా:** ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సైదులు అన్నారు.సోమవారం "మహా " లో "కాసుల కోసం కాన్పులు వ్యాపారం" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంబంధిత శాఖ జిల్లా అధికారుల ఆదేశాలతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ వైరా మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఒకటైన మురళీకృష్ణ హాస్పిటల్ ను రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి ఓటి అసిస్టెంట్స్,క్వాలిఫైడ్ నర్సులతో అర్హత ఉన్న వైద్యులు మాత్రమే వైద్యం చేయాలని,సాధారణ ప్రసవాళ్ళకే ప్రాధాన్యం ఇవ్వాలని, సాధారణ ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

# కారేపల్లిలో సీఎస్‌సీల మోసం

### అమాయకుల బ్యాంకు ఖాతాలో డబ్బుమాయం



**కారేపల్లి, మహా:** కారేపల్లిలో సీఎస్‌సీ (కస్టమర్ సర్వీస్ సెంటర్)ల మోసాలు రోజుకు ఒకటి వెలుగులోకి వస్తున్నాయి. ఎస్‌బీఐ కారేపల్లికి అనుబందం సీఎస్‌పీలో స్వయం సహాయక సంఘం డబ్బులు రూ.20వేలు మాయం చేస్తే ఆలస్యంగా వెలుగులోకి వచ్చి తిరిగి పైకం చెల్లించారు. సోమవారం ఎస్‌బీఐ మాధారం అనుబంధ సీఎస్‌పీ పెన్షన్ తీసుకోవటానికి వచ్చి వృద్దురాలిని బురిడి కొట్టించి రూ.430 అదనంగా కాజేసిన వైనం బయటపడిరది. కారేపల్లి మండలం భల్లునగర్‌తండాకు చెందిన కబత్రి అనే వృద్దురాలు తన పెన్షన్ పైకం కోసం కారేపల్లిలోని మాధారం ఎస్‌బీఐ కు అనుబంధ సీఎస్‌పీకి వెళ్ళింది. వృద్దురాలి వేలిముద్రలు తీసుకున్న సీఎస్‌పీ నిర్వాకులు ఎస్‌బీఐ ఖాతాలో ఉన్న రూ.4030, పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ఉన్న రూ.400 డ్రాచేసి, వృద్దురాలికి మాత్రం రూ.4వేలు చేతిలో పెట్టారు. వృద్దురాలి ఆకౌంట్ నెంబర్ అమె కుమారుడు మోహన్ సెల్ పోన్ లింక్ ఉండటంతో అతనికి డబ్బులు డ్రాచేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి. పెన్షన్ పైకం ఎంత తీశావని తన తల్లిని మోహన్ ప్రశ్నించగా రూ.4వేలు అని చెప్పింది. మెసేజ్‌లో మాత్రం 4430గా రావటంతో కుమారుడు మోహన్ సీఎస్‌పీ సంప్రదించగా మొదట రూ.4వేలు డ్రాచేశామని చెప్పారు. సెల్ మెసేజ్ చూపగా కంగుతిన్న నిర్వాహకులు సాంకేతిక లోపం అంటూ రూ.400లను తిరిగి ఇచ్చివేశారు. రెండు బ్యాంకు ఖాతాల నుండి ఎందుకు డ్రాచేశారని నిలదీయగా బ్యాలన్స్ తెలుసుకోవటానికి వేలిముద్ర వేయించగా పొరపాటున డబ్బులు కట్ అయ్యాయంటూ పొంతలేని సమాధానం ఇచ్చారు. ఈవిషయమై బాధితులు ఎస్‌బీఐ మాధారం బ్రాంచి మేనేజర్‌కు పిర్యాదు చేశారు.